సూర్య
www.suryaa.com
30 Aug 2025 - Page 5

# జేఎన్టీయూ కళాశాలలో ప్రత్యేక పూజలు

**సూర్య సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండోర్ గేమ్స్ షెడ్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, సింగరేణి సంస్థ ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్టు జీఎం కొలిపాక నాగేశ్వరరావు, జీఎం దేబ్బులాల్ బైద్య, సింగరేణి విభాగాల అధిపతులు, అధికారులు, ఎంపీడీవో శైలజ, ఎఇ మహేందర్ రెడ్డి, కాంట్రాక్టు అధ్యాపకులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాదం అందజేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు.

అక్షరం
30 Aug 2025 - Page 6
epaper.aksharamtelugudaily.com

# జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గణేష్ ఉత్సవాలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 29 అక్షరం న్యూస్**

మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండోర్ గేమ్స్ షెడ్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్, సింగరేణి సంస్థ ఆర్3 జిఎం నరేంద్ర సుధాకర్రావ్, అడ్రియాల ప్రాజెక్టు జిఎం కె నాగేశ్వర్రావ్, జిఎం దేబాదుల బైద్య, సింగరేణి విభాగాల అధిపతులు, అధికారులు, ఎంపిడివో శైలజ, ఎఇ మహేందర్రెడ్డి, కాంట్రాక్టు అధ్యాపకులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాదం అందజేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు.

ఈనాడు
epaper.eenadu.net

# జేఎన్టీయూలో జీఎం పూజలు

**కమాన్‌పూర్ (సెంటినరీ కాలనీ):** పన్నూరులోని మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద శుక్రవారం పూజలు నిర్వహించారు. ఆర్జీ-3 జీఎం సుధాకరరావు, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు నవరాత్రి ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, జీఎం భైద్య, ఎంపీడీవో శైలజారాణి, ఏఈ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

Date : 30/08/2025 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03